చదువు

10 ■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్ ఈనాడు

బుధవారం మార్చి 29, 2023

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌లో 138 ఇంజినీర్లు

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(పీజీసీఐఎల్) ట్రైనీ ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

విభాగాలు: ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ / టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ ఇంజినీరింగ్/ ఐటీ తదితరాలు.

అర్హత: కనీసం 60 శాతం మార్కులతో బీఈ/ బీటెక్(ఎలక్ట్రికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత. గేట్ 2023లో అర్హత సాధించాలి.

ఎంపిక: గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలతో

దరఖాస్తు ఫీజు: రూ.500.

ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: 18.04.2023.

వెబ్‌సైట్: https://www.powergrid.in/jobnopportunities

యూపీఎస్‌సీలో 69 పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ) పలు విభాగాల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: రీజనల్ డైరెక్టర్, అసిస్టెంట్ కమిషనర్, అసిస్టెంట్ మినరల్ ఎకనామిస్ట్, అసిస్టెంట్ మైనింగ్ ఇంజనీర్.. తదితరాలు.

అర్హత:

రీజనల్ డైరెక్టర్: ఎంఎస్సీ (మైక్రోబయాలజీ/ వృక్షశాస్త్రం/ ప్లాంట్‌పాథాలజీ/ మైకాలజీ) ఉత్తీర్ణత.

వయసు: 55 ఏళ్లు ఉండాలి.

అసిస్టెంట్ కమిషనర్: మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత.

వయసు: 40 ఏళ్లు ఉండాలి.

అసిస్టెంట్ ఓర్ డ్రెస్సింగ్ ఆఫీసర్: డిగ్రీ/ మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత. **వయసు:** 35 ఏళ్లు ఉండాలి.

అసిస్టెంట్ మినరల్ ఎకనామిస్ట్: బ్యాచిలర్స్ డిగ్రీ/ మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత.

వయసు: 35 ఏళ్లు ఉండాలి.

అసిస్టెంట్ మైనింగ్ ఇంజినీర్: డిగ్రీ ఉత్తీర్ణత.

వయసు: 30 ఏళ్లు ఉండాలి.

యూత్ ఆఫీసర్: మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత.

వయసు: 30 ఏళ్లు ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూతో

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 13.04.2023.

వెబ్‌సైట్: https://www.upsc.gov.in

ప్రవేశాలు

ఏఐటీ, పుణెలో డేటా సైన్స్

పుణెలోని ఆర్మీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 2023-24 విద్యా సంవత్సరానికి ఎంఈ (డేటా సైన్స్) కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. జనరల్ ఆర్మీ పర్సనల్, మాజీ సైనికులు, వార్ విడోస్ దరఖాస్తు చేసుకోవచ్చు.

సీట్లు: 24

అర్హత: 50 (రిజర్వ్‌డ్ కేటగిరీకి 45) శాతం మార్కులతో ఏదైనా విభాగంలో ఇంజినీరింగ్/ టెక్నాలజీలో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు గేట్‌లో అర్హత సాధించాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-05-2023.

వెబ్‌సైట్:
https://www.aitpune.com/admissionsMEDS.aspx

ట్రిపుల్ ఐటీ పుణెలో ఎంటెక్, పీహెచ్‌డీ

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ట్రిపుల్ ఐటీ) పుణె 2023 విద్యా సంవత్సరానికి ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

ఎంటెక్ ప్రోగ్రాం: 34 సీట్లు

స్పెషలైజేషన్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(24 సీట్లు), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(10 సీట్లు).

అర్హత: 60 శాతం మార్కులతో బీఈ, బీటెక్, ఎంఎస్సీ, ఎంసీఏ ఉత్తీర్ణులై ఉండాలి.

పీహెచ్‌డీ ప్రోగ్రాం

విభాగాలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్, అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ డేటా సైన్స్.

అర్హత: 60 శాతం మార్కులతో బీఈ, బీటెక్, ఎంసీఏతో పాటు గేట్ స్కోరు ఉండాలి. లేదా ఎంఏ, ఎంఫిల్, ఎంబీఏ, ఎంఎస్సీ, ఎంటెక్, ఎంఈ, ఎంటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

ప్రవేశం: రాత పరీక్ష, ఇంటర్వ్యూలతో

దరఖాస్తు రుసుము: రూ.590 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.295).

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 10-05-2023.

వెబ్‌సైట్: https://www.iiitp.ac.in/updates

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలు ఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా:
చదువు,
ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్,
అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,
రామోజీ ఫిల్మ్‌సిటీ - 501 512 edc@eenadu.in

డిప్లొమాలకు దారి... పాలీసెట్

చిన్న వయసులోనే చక్కని ఉపాధికి పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు బాట వేస్తున్నాయి. ఈ చదువులను తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థలు అందిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని సాంకేతిక విద్య శిక్షణ సంస్థలు పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (పాలీసెట్)-2023 ప్రకటనలు విడుదలచేశాయి. పరీక్షలో ప్రతిభ చూపినవారు మూడేళ్లు, ఆపై వ్యవధితో ఉన్న పలు డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు. సాంకేతిక అంశాలపై మక్కువ ఉన్నవారు ఈ చదువుల్లో చేరడానికి ప్రాధాన్యం ఇవ్వవచ్చు. భవిష్యత్తులో ఉద్యోగం, స్వయం ఉపాధి, ఉన్నత విద్య దిశగా అడుగులేయవచ్చు.

పదో తరగతి పూర్తిచేసుకున్నవారి ముందు ఉన్న దారుల్లో డిప్లొమా కోర్సులు ముఖ్యమైనవి. గణితం, భౌతిక రసాయన శాస్త్రాల్లో పట్టు ఉన్నవారు డిప్లొమాలో రాణించవచ్చు. ప్రశ్నలన్నీ ఈ సబ్జెక్టుల్లోని అంశాలపైనే ఉంటాయి. చదువుకున్న బ్రాంచీని బట్టి కోర్సు పూర్తయిన వెంటనే ఉద్యోగం లేదా స్వయం ఉపాధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. అందువల్ల ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నవారు, ఇప్పటికే పూర్తయినవారు ఆసక్తి ఉంటే పాలిటెక్నిక్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ఠ వయోపరిమితి లేదు. డిప్లొమా అర్హతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని పలు ఉద్యోగాలకు పోటీ పడవచ్చు. పలు ప్రభుత్వ, పేరొందిన పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రాంగణ నియామకాలూ జరుగుతున్నాయి. వీరికి ఆకర్షణీయ వేతనాలూ దక్కుతున్నాయి.

ఇవీ కోర్సులు

ఎక్కువ సంఖ్యలో బ్రాంచీలు ఉండటం డిప్లొమాల ప్రత్యేకత. అందువల్ల ప్రత్యేక ఆసక్తి ఉన్న విభాగాన్ని ఎంచుకునే అవకాశం విద్యార్థులకు దక్కుతుంది. సివిల్, ఆర్కిటెక్చరల్ అసిస్టెంటిషిప్, మెకానికల్, ఆటోమొబైల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, కంప్యూటర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మైనింగ్, కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్, గార్మెంట్ టెక్నాలజీ, క్రాఫ్ట్ టెక్నాలజీ, హోమ్ సైన్స్, మెటలర్జికల్, కెమికల్, సిరామిక్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, టెక్స్‌టైల్, రెఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్, పెట్రోలియం టెక్నాలజీ, పెట్రో కెమికల్ టెక్నాలజీ, ప్యాకేజింగ్ టెక్నాలజీ, ప్రింటింగ్ టెక్నాలజీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఫుట్‌వేర్ టెక్నాలజీ, లెదర్ టెక్నాలజీ.. తదితర బ్రాంచీలను ఏపీ, తెలంగాణ పాలిటెక్నిక్ కళాశాలల్లో మూడేళ్లు, మూడున్నరేళ్ల వ్యవధితో అందిస్తున్నారు.

కొన్నేళ్ల నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఏఐ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, కమ్యూనికేషన్ అండ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ బిగ్ డేటా, సైబర్ సెక్యూరిటీ, వెబ్ డిజైనింగ్, 3డీ యానిమేషన్ గ్రాఫిక్స్, యానిమేషన్-మల్టీ మీడియా టెక్నాలజీ... మొదలైన కోర్సులను రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎంపిక చేసిన కళాశాలల్లో డిప్లొమాలో భాగంగా అందిస్తున్నారు. పాలీసెట్‌లో చూపిన ప్రతిభతో వీటిలోనూ చేరవచ్చు. ఇవే కోర్సులను బీఎస్సీ/బీటెక్‌లో చదువుకోవచ్చు.

ఉద్యోగాలెన్నో..

డిప్లొమా కోర్సులు పూర్తిచేసుకున్నవారికి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థలతోపాటు పలు ప్రభుత్వ అనుబంధ సంస్థలు, విభాగాల్లో ఉద్యోగాలు ఎక్కువగా లభిస్తున్నాయి. వీరికి మహారత్న, నవరత్న, మినీరత్న, పబ్లిక్ సెక్టార్ కంపెనీల్లో వేల సంఖ్యలో కొలువులున్నాయి. రైల్వేల్లో జూనియర్ ఇంజినీర్ (జేఈ) పోస్టులకు డిప్లొమా విద్యార్థతతోనే పోటీపడవచ్చు. అలాగే వివిధ కేంద్రీయ సంస్థల్లోనూ జేఈ ఖాళీలను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ఏడాది లేదా రెండేళ్లకు ఒకసారి భర్తీ చేస్తోంది. పరీక్షలో ప్రతిభ చూపినవారికి ఏడో వేతన సంఘం లెవెల్-6 ప్రకారం రూ.35,400 మూల వేతనం లభిస్తుంది. వీరు మొదటి నెల నుంచే అన్ని ఆలవెన్సులూ కలుపుకుని సుమారు రూ.55,000 జీతం పొందవచ్చు. రాష్ట్ర స్థాయిలో.. విద్యుత్తు పంపిణీ, రహదారులు, భవనాలు; పంచాయతీరాజ్, నీటిపారుదల...తదితర శాఖల్లో డిప్లొమాతో మేటి అవకాశాలు సొంతం చేసుకోవచ్చు. ఈ కోర్సులు పూర్తిచేసుకున్నవారికి ప్రైవేటు రంగంలో విస్తృతంగా ఉద్యోగాలు దక్కుతున్నాయి. నిర్మాణ పరిశ్రమ, ఆటోమొబైల్, పవర్ ప్లాంట్లు, ఇంజినీరింగ్ సంస్థల్లో వీరు సులువుగానే నిలదొక్కుకోవచ్చు. పేరొందిన పాలిటెక్నికల్ కళాశాలల్లో ప్రాంగణ నియామకాలు జరుగుతున్నాయి. పలు విభాగాల్లో సేవలు అందిస్తోన్న కార్పొరేట్ సంస్థలు వీరిని ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగంలోకి తీసుకుంటున్నాయి. రైల్వేలో లోకో పైలట్ ఉద్యోగాలకు సంబంధిత బ్రాంచీల్లో డిప్లొమా పూర్తిచేసుకున్నవారు పోటీపడొచ్చు. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ బ్రాంచీలవారికి ప్రభుత్వ రంగ సంస్థలు, అనుబంధ విభాగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉంటాయి. విద్యుదుత్పాదక, పంపిణీ సంస్థల్లో ఎలక్ట్రికల్ విభాగం వాళ్లు రాణించగలరు. సివిల్ అభ్యర్థులు నీటిపారుదల శాఖ, ప్రజారోగ్యం, రహదారులు, రైల్వే, నిర్మాణ రంగంలో సేవలు అందించవచ్చు. కొన్ని బ్రాంచీల వారికి రక్షణ రంగంలోనూ కొలువులు ఉన్నాయి. ఎయిర్ ఫోర్సులో ఎక్స్, వై ట్రేడులు; కోస్టుగార్డులో యాంత్రిక్ పోస్టులకు డిప్లొమా అర్హతతో పోటీ పడవచ్చు. డిప్లొమాతోనే దుబాయ్, సింగపూర్, మలేషియా...తదితర చోట్ల పెద్ద మొత్తంలో వేతనంతో మంచి అవకాశాలు సొంతం చేసుకోవచ్చు.

ముఖ్య తేదీలు

తెలంగాణ

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 24

పరీక్ష తేదీ: మే 17

ఫలితాలు: పరీక్ష జరిగిన 12 రోజుల తర్వాత

వెబ్‌సైట్: https://polycetts.nic.in

ఆంధ్రప్రదేశ్

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 30

దరఖాస్తు ఫీజు: ఓసీ, బీసీలకు రూ.400. ఎస్సీ, ఎస్టీలకు రూ.100

పరీక్ష తేదీ: మే 10 (54 ప్రాంతాల్లో 400 కేంద్రాల్లో నిర్వహిస్తారు)

ఫలితాలు: మే 25

వెబ్‌సైట్: https://polycetap.nic.in

ఉన్నత విద్య

డిప్లొమా అనంతరం ఉన్నత విద్య దిశగా అడుగులేయాలని భావించినవాళ్లు ఈసెట్‌తో నేరుగా బీటెక్ రెండో సంవత్సరం కోర్సుల్లో చేరిపోవచ్చు. వీరు ఎంసెట్/ఈఏపీసెట్, ఐఐటీ-జేఈఈ రాసుకోవచ్చు. కొన్ని బ్రాంచీలవారికి నేరుగా బీఎస్సీ రెండో సంవత్సరం కోర్సుల్లోకీ తీసుకుంటారు. డిప్లొమా అర్హతతో ఉద్యోగంలో చేరినవాళ్లు ఇంజినీర్స్ ఇన్‌స్టిట్యూషన్ అందించే అసోసియేట్ మెంబర్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఏఎంఐఈ) పూర్తిచేసుకోవచ్చు. ఇది బీటెక్‌తో సమాన స్థాయి కోర్సు. ఆ తర్వాత ఎంటెక్ దిశగానూ అడుగులేయవచ్చు. లేదా డిప్లొమా అర్హతతోనే ఆసక్తి ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులూ చదువుకోవచ్చు.

పరీక్ష ఇలా..

పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ఏపీలో నిర్వహించే పరీక్షలో... మొత్తం 120 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. రుణాత్మక మార్కులు లేవు. వ్యవధి 2 గంటలు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల నుంచి పదో తరగతి సిలబస్ ప్రకారం ప్రశ్నలు వస్తాయి. సెక్షన్-ఎ: మ్యాథ్స్ 50, సెక్షన్- బి: ఫిజిక్స్ 40, సెక్షన్-సి: కెమిస్ట్రీ 30 ప్రశ్నలు ఉంటాయి.

తెలంగాణ పాలీసెట్‌తో రెగ్యులర్ పాలిటెక్నిక్ కోర్సులతోపాటు అగ్రికల్చర్, ఫిషరీస్, వెటర్నరీ, హార్టికల్చర్ డిప్లొమాల్లోకీ అవకాశం కల్పిస్తున్నారు. అందువల్ల ఈ కోర్సుల్లో చేరాలనుకునేవారు పరీక్ష రాయడం తప్పనిసరి. తెలంగాణ పాలీసెట్‌లో మ్యాథ్స్ 60, ఫిజిక్స్ 30, కెమిస్ట్రీ 30, బయాలజీ 30 మార్కులకు ఉంటాయి. పరీక్ష వ్యవధి రెండున్నర గంటలు. రెగ్యులర్ డిప్లొమాలో ప్రవేశం ఆశించేవారు బయాలజీ రాయనవసరం లేదు. అన్ని కోర్సులకూ ప్రయత్నించాలనుకున్నవారు, ప్రత్యేక డిప్లొమాల్లో చేరాలని భావించేవారు బయాలజీనీ రాయాలి.

- పాత ప్రశ్నపత్రాలు, మాదిరి ప్రశ్నలు పాలీసెట్ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉన్నాయి. వాటిని పరిశీలించి పరీక్షపై పూర్తి అవగాహన పొందవచ్చు.
- పదో తరగతి పాఠ్యపుస్తకాలు బాగా చదువుకుంటే సరిపోతుంది. పరీక్షకు ముందు 10 మాక్ టెస్టులు రాసి, ఫలితాలు విశ్లేషించుకుని, సన్నద్ధతను మెరుగుపర్చుకుంటే పేరున్న పాలిటెక్నిక్ కాలేజీలో, కోరుకున్న డిప్లొమా కోర్సులో సీటు పొందవచ్చు.
- పాలీసెట్ సన్నద్ధతతోనే గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ఎంపీసీ/బైపీసీ గ్రూపుల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్షను ఎదుర్కోవచ్చు.
- ఈ పరీక్షను పదో తరగతి విద్యార్థతతో ఏ వయసువారైనా రాసుకోవచ్చు.

ఐఐఎం రోహ్‌తక్‌లో.. ఐపీఎం, ఐపీఎల్

ఎంబీఏ కోర్సులకు దేశంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లు ప్రసిద్ధ సంస్థలు. ఇప్పుడివి ఇంటర్మీడియట్ విద్యార్థతతో ఇంటిగ్రేటెడ్ విధానంలో మేనేజ్‌మెంట్ కోర్సులు అందిస్తున్నాయి. ఇటీవల ఐఐఎం రోహ్‌తక్ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ (ఐపీఎం), ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ లా (ఐపీఎల్) కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటన విడుదలచేసింది. ఇంటర్ ఉత్తీర్ణులు, ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సన్నద్ధమవుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష, ఇంటర్వ్యూలతో సీట్లు కేటాయిస్తారు. ప్రకటనలకు సంబంధించిన పూర్తి వివరాలు...

ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు ప్రారంభించిన మొదటి ఐఐఎంగా ఇండౌర్ గుర్తింపు పొందింది. ఆ తర్వాత నుంచి మరికొన్ని ఐఐఎంలు ఈ విధానంలో చదువులు అందిస్తున్నాయి. 2019 నుంచి ఐఐఎం రోహ్‌తక్ ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ బాట పట్టింది. ఇంటర్ తర్వాత మేనేజ్‌మెంట్ విద్య చదవాలనుకున్నవారికి ఐపీఎం ఎంతో ప్రయోజనం. ఏడాదికి మూడు చొప్పున ఐదేళ్ల కోర్సులో 15 టర్మ్‌లు ఉంటాయి. ఒక్కో టర్మ్ 3 నెలలు. మొత్తం కోర్సులో రెండు భాగాలుంటాయి. మొదటి భాగంలో ప్రాథమికాంశాలపై దృష్టి సారిస్తారు. రెండో భాగంలో మేనేజ్‌మెంట్ విద్యలో మెలకువలు అందిస్తారు. ప్రతి అకడమిక్ సంవత్సరం చివరలోనూ ఇంటర్న్‌షిప్‌లు పూర్తిచేయాలి. కోర్సు పూర్తిచేసుకున్నవారికి ఐఐఎం రోహ్‌తక్ ఎంబీఏతోపాటు బీబీఏ డిగ్రీను ప్రదానం చేస్తుంది. మూడేళ్ల తర్వాత వైదొలిగినవారికి బీబీఏ డిగ్రీ అందిస్తారు. మొత్తం 180 సీట్లు ఉన్నాయి. ఐదేళ్లకూ కోర్సు ఫీజు సుమారు రూ.35 లక్షలు. బ్యాంకుల నుంచి రుణం పొందవచ్చు.

పరీక్ష ఇలా...

క్వాంటిటేటివ్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్, వెర్బల్ ఎబిలిటీ ఒక్కో విభాగం నుంచి 40 ప్రశ్నలు వస్తాయి. ప్రతి విభాగాన్నీ 40 నిమిషాల్లో పూర్తిచేయాలి. మొత్తం పరీక్ష వ్యవధి రెండు గంటలు. అన్నీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలే. సరైన సమాధానానికి 4 మార్కులు. తప్పు జవాబుకు ఒక మార్కు తగ్గిస్తారు.

పర్సనల్ ఇంటర్వ్యూ

ఆప్టిట్యూడ్ టెస్టులో అర్హత సాధించినవారికి ఇంటర్వ్యూ జూన్ రెండోవారంలో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా అకడమిక్స్, జనరల్ అవేర్‌నెస్, కమ్యూనికేషన్ స్కిల్స్ పరిశీలిస్తారు.

వెయిటేజీ

ఆప్టిట్యూడ్ టెస్టు స్కోర్‌కు 45 శాతం, పర్సనల్ ఇంటర్వ్యూ 15 శాతం, పాస్ట్ అకడమిక్స్ 40 (పదో తరగతికి 20, ఇంటర్మీడియట్‌కు 20) శాతం వెయిటేజీ ఉంటాయి. ఫలితాలు జులై మొదటి వారంలో వెలువడతాయి. ఆగస్టు మొదటి వారం నుంచి తరగతులు ప్రారంభిస్తారు.

అర్హత: పదోతరగతి, ఇంటర్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 55 శాతం తప్పనిసరి. వయసు జూన్ 30, 2023 నాటికి 20 ఏళ్లలోపు ఉండాలి.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ: ఏప్రిల్ 10

పరీక్ష తేదీ: మే 20

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విశాఖపట్నం

వెబ్‌సైట్: https://www.iimrohtak.ac.in/

ఐపీఎల్

ఐఐఎం రోహ్‌తక్ న్యాయవిద్యలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బీబీఏ ఎల్ఎల్‌బీ కోర్సునూ అందిస్తోంది. 60 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తిచేసినవారు, ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఐపీఎంకు వర్తించే అర్హత నిబంధనలే దీనికీ ఉన్నాయి. జూన్ 30, 2023 నాటికి వయసు 20 ఏళ్లకు మించరాదు.

క్లాట్‌లో చూపిన ప్రతిభతో సీట్లు భర్తీ చేస్తారు. అందువల్ల ఈ సంస్థలో చదవాలనుకునేవారు క్లాట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 20 వరకు అవకాశం ఉంది. లేదా ఐపీఎం (ఐదేళ్ల ఎంబీఏ) పరీక్షతోనూ ఐపీఎల్‌లో చేరవచ్చు. ఆ పరీక్షలో ఉన్న అంశాలకు అదనంగా లీగల్ రీజనింగ్ విభాగంలో ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. ఇందులో 20 ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి 20 నిమిషాలు. పరీక్షలో ప్రతిభ చూపినవారికి జూన్ రెండోవారంలో ఇంటర్వ్యూ నిర్వహించి, సీట్లు కేటాయిస్తారు. కోర్సు ఫీజు రూ.28.35 లక్షలు. ఐదేళ్ల చదువు విజయవంతంగా పూర్తిచేసుకున్నవారికి బీబీఏ-ఎల్ఎల్‌బీ డిగ్రీని ప్రదానం చేస్తారు.

బీడీఎస్ తర్వాత..

బీడీఎస్ చదువుతున్నాను. తర్వాత ఉన్నత విద్య కోసం యూఎస్ యూనివర్సిటీకి వెళ్లాలని ఉంది. అక్కడి యూనివర్సిటీలు, స్కాలర్‌షిప్ వివరాలు తెలుపగలరు. - కావ్య

■ బీడీఎస్ తర్వాత యూఎస్‌లో పీజీ చేయాలంటే యూనివర్సిటీ ఆఫ్ మిచిగన్, వాషింగ్టన్, బోస్టన్ యూనివర్సిటీ, టెక్సాస్ ఎ అండ్ ఎం యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ ఇలినాయిస్, నార్త్ కరోలినా, హార్వర్డ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా,

బహామో స్టేట్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ అలబామాల్లో అవకాశం ఉంది. ఇక స్కాలర్‌షిప్ విషయానికి వస్తే.. ఏడీఈఏ/ క్రెస్ట్ ఓరల్ బి స్కాలర్‌షిప్ ఫర్ డెంటల్, డెంటల్ ట్రేడ్ అలయన్స్ ఫౌండేషన్, ఏడీఈఏ/గ్లాక్సీ స్మిత్‌క్లైన్ కన్స్యూమర్ హెల్త్ కేర్ డెంటిస్ట్రీ స్కాలర్‌షిప్, ఏడీఈఏ ఫౌండేషన్ డెంటల్ స్టూడెంట్ స్కాలర్‌షిప్, బారిగోల్డ్ వాటర్, క్రాక్‌డాట్ ప్రి డెంటల్ స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయి.

- ప్రా.బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

మెషీన్ లెర్నింగ్

సంస్థ: ఎకో ఆర్బిట్ ఏఐ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 6
అర్హతలు: కంప్యూటర్ విజన్, డీప్ లెర్నింగ్, మెషీన్ లెర్నింగ్, ఓపెన్‌సీవీ, పైతాన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/09b857

ఆపరేషన్స్

సంస్థ: బ్లింకిట్ (బ్లింక్ కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్)
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 6
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, ఆపరేషన్స్, రిక్రూట్‌మెంట్, సేల్స్, సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f42377

జోహో వన్ ఇంప్లిమెంటేషన్

సంస్థ: డైమండ్ బ్యాండ్ నైఫ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 6
అర్హతలు: అకౌంటింగ్, అమెజాన్ వెబ్ సర్వర్, కంప్యూటర్ నెట్‌వర్కింగ్, ఫైనాన్షియల్ లిటరసీ, గూగుల్ సూట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/621dd3

సేల్స్ అండ్ మార్కెటింగ్

సంస్థ: గ్రూప్‌ఇన్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000-12,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 6
అర్హతలు: బిజినెస్ ఎనలిటిక్స్, సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/0cd9a0

వెబ్ డెవలప్‌మెంట్

సంస్థ: ఎల్ఎంవీ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 6
అర్హతలు: సీఎస్ఎస్, హెచ్‌టీఎంఎల్, జావాస్క్రిప్ట్, నోడ్.జేఎస్.. నైపుణ్యాలు
☛ internshala.com/i/0ba6f9

సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: టుడేస్ కలామ్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
అర్హతలు: ఎస్ఎంఎం నైపుణ్యం
* internshala.com/i/e2794a

విజయవాడలో

సాఫ్ట్‌వేర్ ఎనలిటిక్స్

సంస్థ: పింక్‌మూన్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 6
అర్హతలు: ఎక్స్‌ప్రెస్.జేఎస్, ఎంఎస్-ఎక్సెల్, మై ఎస్‌క్యూఎల్ సర్వర్, రియాక్ట్‌జేఎస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/69d80a

ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్

సంస్థ: స్వస్టిక్ ఫార్మాస్యూటికల్స్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 4
అర్హతలు: అడ్వినో, సర్క్యూట్ డిజైన్, ఎంబెడెడ్ సిస్టమ్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/4ba90f

వరంగల్‌లో

వెబ్ డెవలప్‌మెంట్

సంస్థ: మాగ్నిపై ఐటీ
స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: బూట్‌స్ట్రాప్, సీఎస్ఎస్, డిజాంగో, హెచ్‌టీఎంఎల్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, జావాస్క్రిప్ట్, మెషీన్ లెర్నింగ్, మైఎస్‌క్యూఎల్.. నైపుణ్యాలు
☛ internshala.com/i/c31c55